

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 10-07-2026 | సంపుటి - 29 | సంచిక -48 | రూ : 4 | పేజీలు: 8




## హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల

- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, వెబ్‌సైట్ ప్రారంభం
- కొత్త క్రీడా పాలసీతో క్రీడారంగానికి ప్రోత్సాహం
- గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో క్రీడలు వెనుకబడ్డాయని వ్యాఖ్య
- నవంబర్‌లో ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ

2లో

### భారత్‌తో వాణిజ్య బంధం

## కీలక అడుగు వేసిన లక్సన్



- భారత్ ఎఫ్‌టీఏపై లక్సన్ కీలక వ్యాఖ్యలు
- తమ 57 శాతం ఎగుమతులకు భారత్‌లో సుంకం ఉండదని వెల్లడి
- తమ వ్యాపారాలకు కొత్త అవకాశాలు వస్తాయన్న లక్సన్
- మోదీ పర్యటనకు ముందే ప్రకటన
- 40 ఏళ్ల తర్వాత భారత్ ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటన

ఢిల్లీ: భారత్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ అవకాశాలు తీసుకురానుందని ఆ దేశ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ తెలిపారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలి రోజునే న్యూజిలాండ్ ఎగుమతుల్లో 57 శాతం వస్తువులు సుంకం లేకుండా భారత్‌లోకి ప్రవేశిస్తాయని వెల్లడించారు. ఈ మేరకు లక్సన్ సోషల్ **తరువాయి 2లో**

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. తెలంగాణ ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టులు

- పర్మినెంట్ ప్రాతిపదికన కండక్టర్ ఉద్యోగాల భర్తీ
- రాత పరీక్ష, ఇంటర్వ్యూ లేకుండానే నియామకాలు
- పదో తరగతి మార్కుల ఆధారంగా ఉద్యోగాలు

2లో






## హెచ్ఐవీ కట్టడికి కొత్త వ్యాక్సిన్.. ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు!

- హెచ్ఐవీ వ్యాక్సిన్ అభివృద్ధిలో కీలక ముందడుగు
- జంతువులపై జరిపిన ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు
- వైరస్‌ను ఎదుర్కొనే శక్తివంతమైన యాంటీబాడీల ఉత్పత్తి
- మనుషులపై క్లినికల్ ట్రయల్స్ దశకు చేరుకున్న పరిశోధనలు

2లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

### ఆస్ట్రేలియాలో స్పందించిన ప్రధాని మోదీ

- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన
- అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ మొదలైన సైనిక దాడులు






### ఇందిరమ్మ ఇళ్ల పథకంలో

## భాగస్వాములు కండి!

- లబ్ధిదారులకు స్టీల్, సిమెంట్‌ను తక్కువ ధరకే అందించండి
- పరిశ్రమల యజమానులకు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు పిలుపు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో స్టీల్, సిమెంట్ పరిశ్రమల యాజమానులు కూడా భాగస్వాములు కావాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. సచివాలయంలో గురువారం ఇందిరమ్మ పథకం, నిర్మాణ సామగ్రి ధరలు, పరిశ్రమల సహకారం తదితర అంశాలపై పరిశ్రమల యాజమానులతో మంత్రులు సమావేశమయ్యారు. "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన స్టీల్, సిమెంట్ ధరలను తగ్గించాలి. సామాజిక బాధ్యతతో పరిశ్రమల యాజమానులు నిర్ణయం తీసుకోవాలి. నిర్మాణ సామగ్రిని ఏ విధంగా లబ్ధిదారులకు చేరవేయాలనే దానిపై అధికారులు రూట్‌మ్యాప్‌ను తయారు చేయాలి. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా 1,0001,500 ఇళ్లను మంజూరు చేస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. మూడు, నాలుగు విడతల్లోనూ పేదలకు ఇళ్లు మంజూరు చేస్తాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టలేదు. ఈ విషయంలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది" అని మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి గౌతమ్, పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, టీజీఐఐసీ ఎండీ శశాంక పాల్గొన్నారు.

## మెట్రో-1లో వాటాపై కేంద్రం ఆసక్తి!

- వేర్వేరు యాజమాన్యాలతో నిర్వహణ కష్టమని అభ్యంతరం
- ఒకే గొడుగు కింద ఉంటేనే మేలంటూ సంకేతాలు
- విలువ మళ్లీ మదింపునకు ఇదే కారణమని సమాచారం

హైదరాబాద్: మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్‌లో వాటా తీసుకోవాలని కేంద్రం ఆసక్తి చూపిస్తోందా... అందుకే ప్రాజెక్ట్ విలువను మరోసారి మదింపు చేయిస్తోందా... అవుననే అంటున్నారు అధికారులు. కేంద్రంతో జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలిస్తే ఇదే అనిపిస్తోందనీ చెబుతున్నారు. మెట్రోలోని ఫేజ్ 1, ఫేజ్ 2లు వేర్వేరు యాజమాన్యాల కింద ఉంటే నిర్వహణలో సమస్యలు వస్తాయని అభ్యంతరం చెబుతోందని, ఒకే యాజమాన్యంలో ఉంటే మేలని సూచిస్తోందని తెలిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం...

**అప్పుడు చూద్దామన్న రాష్ట్రం...**



మెట్రో ఫేజ్ 1లోని ఎల్‌అండ్‌టీ వాటాను 100% కొనుగోలు చేశాక రాష్ట్ర ప్రభుత్వం దానికి పూర్తిస్థాయి యాజమాని అవుతుంది. విస్తరణలో భాగంగా చేపట్టనున్న ఫేజ్ 2ను కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్టుగా ప్రతిపాదించారు. నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ సమయంలో సమన్వయ సమస్యలు వస్తే ఎలా పరిష్కరిస్తారంటూ కేంద్ర ప్రభుత్వం గతంలో అడిగింది. రెండోదశ **తరువాయి 2లో**



## అప్రమత్తం కాకపోతే ఓటు హక్కుకు ముప్పు

- ఆన్‌లైన్‌లోనూ.. ఎన్యూమరేషన్ పత్రాల సమర్పణ
- ఇక మిగిలింది 5 రోజులే

2లో

# అప్రమత్తం కాకపోతే ఓటు హక్కుకు ముప్పు

హైదరాబాద్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు సంబంధించి ఓటర్లు వారి వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పత్రాలను వెనక్కి ఇవ్వడానికి కేవలం 5 రోజులే సమయముంది. రాష్ట్రంలో మొత్తం 4,16,27,694 మంది ఓటర్లకు గురువారం సాయంత్రానికల్లా 4,15,41,753 (99.79%) మందికి ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ పూర్తిచేశామని, వాటిలో 3,07,68,932 (73.91%) ఓటర్లకు సంబంధించిన పత్రాల డిజిటలైజేషన్ పూర్తయ్యిందని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో చాలామంది ఓటర్లకు ఇప్పటికీ ఎన్యూమరేషన్ పత్రాలే అందలేదు. కొన్నిచోట్ల బీఎల్‌వోలకు కాల్ చేసినా, స్పందించట్లేదనే ఆరోపణలున్నాయి. ఓటర్లు.. తమ వివరాలు నింపిన పత్రాలను ఈ నెల 14లోగా బీఎల్‌వోలకు అందజేయకపోతే వారి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే పత్రాలు సమర్పించి ఉంటే.. అవి డిజిటలైజ్ అయ్యాయో లేదో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. అలాగే ఎన్యూమరేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లోనూ సమర్పించొచ్చు. బీఎల్‌వోతో పని లేకుండానే ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో మ్యాపింగ్ చేసుకోవచ్చు.

**ఆన్‌లైన్‌లో సమర్పించాలంటే..**

ఓటరు మొబైల్ నంబరు తప్పనిసరిగా ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నంబర్‌తో (ఎపిక్ ఐడీ) అనుసంధానమై ఉండాలి. ఓటరు ఐడీ కార్డులో ఉన్న మీ పేరు స్పెల్లింగ్, ఆధార్ కార్డులోని పేరుతో పూర్తిగా సరిపోలాలి.

స్పెల్లింగ్‌లో ఏమైనా తేడా ఉంటే ఎన్యూమరేషన్ పత్రం సమర్పించేటప్పుడు డిజిటల్ ఈసైన్ ఫెయిల్ అవుతుంది.

* **ఓటర్ల జాబితాలో మీ పేరు వెతుక్కోవడమెలా?**

సర్‌లో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ పత్రం సమర్పించాలన్నా, లేదా బీఎల్‌వోకు నేరుగా అందించాలన్నా 2002 నాటి ఓటర్ల జాబితాలో మీ పేరు లేదా మీ తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మ, నాన్నమ్మ, ఇతర సంబంధీకుల పేర్లు ఎక్కడున్నాయో గుర్తించి, ఆ వివరాలు నమోదు చేయాలి. ప్రస్తుత, 2002 నాటి ఓటర్ల జాబితాలు https://voters.eci.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. మీ ఎపిక్ కార్డు నంబర్, ఫోన్ నంబర్, వివరాలు సమర్పించడం ద్వారా అవి తెలుసుకోవచ్చు. మొబైల్‌లో అయితే ఈసీఐ నెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులోనూ వివరాలు పొందొచ్చు. 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రతి పోలింగ్ కేంద్రంలో, బీఎల్‌వోల వద్ద, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల వద్ద ఉంటాయి. వారిని సంప్రదించొచ్చు. 1. https://voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అంతకుముందే మీరు రిజిస్టర్ చేసుకొని ఉంటే.. ఆ వివరాలతో లాగిన్ కావాలి. కొత్త యూజర్ అయితే సైన్ అప్ చేయాలి. 2. వెబ్‌సైట్‌లోకి ప్రవేశించగానే పైభాగంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్2026' అని ఆప్షన్ కనిపిస్తుంది. దాని కిందే 'ఫిల్ ఎన్యూమరేషన్ ఫాం' అనే విభాగముంటుంది. దానిపై క్లిక్ చేయాలి. 3. 'సర్ ఆన్‌లైన్ ఫామ్ సబ్‌మిషన్ బై ఎలక్టోర్' అని కనిపిస్తుంది. దాని కింద 'సెలక్ట్ స్టేట్' అంటూ ఒక డ్రాప్ డౌన్ విభాగం కనిపిస్తుంది. అందులోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకోవాలి. 4. తర్వాత 10 అంకెలు కలిగిన మీ ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నంబర్ (ఎపిక్ ఐడీ) నమోదు చేసి, సెర్చ్ చేయాలి. 5. మీ పేరు, ఎపిక్ నంబర్, శాసనసభ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం సంఖ్య, పేరు, ఆ పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితాలో మీ సీరియల్ నంబర్ వంటి వివరాలున్న ఎన్యూమరేషన్ పత్రం స్క్రీన్‌పై కనిపిస్తుంది. 6. 'సెండ్ ఓటీపీ'పై క్లిక్ చేస్తే మీ ఓటరు ఐడీతో అనుసంధానమైన మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే ఫాంలోని మిగతా భాగాలు అన్‌లాక్ అవుతాయి. 7. 2002 నాటి ఓటర్ల జాబితాతో మీ పేరు మ్యాపింగ్ చేసుకోవడానికి మూడు కేటగిరీలు ఉంటాయి. వాటిల్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవాలి. ఆ మూడు కేటగిరీల వివరాలివి.

ఎ. 2002 నాటి ఓటర్ల జాబితాలో మీ పేరు ఉంటే దాన్ని మ్యాపింగ్ చేయాలి.

బి. మీ పేరు లేకపోయినా.. మీ తల్లిదండ్రులు, తాత, అమ్మమ్మ, నాన్నమ్మల పేర్లు ఉంటే వారి పేర్లతో మ్యాపింగ్ చేసుకోవాలి.

సి. మీ పేరు లేదా మీ తల్లిదండ్రులు, మీ సంబంధీకుల పేర్లు జాబితాలో లేకపోవడం.

(2002 నాటి ఓటర్ల జాబితా వివరాలు మీ వద్ద అందుబాటులో లేకపోతే ఓటర్ పోర్టల్ డ్యాష్‌బోర్డులోకి వెళ్లి 'సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ సర్' టూల్ ఉపయోగించి వెతకొచ్చు.)

8. ఎంపిక చేసుకున్న కేటగిరీ ఆధారంగా ఎన్యూమరేషన్ ఫాంలో నిర్దేశిత వివరాలు నింపాలి. 2002 నాటి ఓటర్ల జాబితాలో మీ పేరు లేకపోయినా మీ కుటుంబసభ్యులు లేదా బంధువుల పేర్లు ఉంటే ఆ వివరాలు పొందుపరచాలి. నియోజకవర్గం మారితే పాత నియోజకవర్గం/పార్ట్ నంబరు వివరాలు నమోదు చేయాలి. తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటోను అప్‌లోడ్ చేయాలి.

9. ఎన్యూమరేషన్ ఫాం నింపేశాక.. తప్పులను సరిచేసుకోవడానికి ప్రివ్యూ బటన్‌పై క్లిక్ చేయాలి. అన్నీ సరిగా ఉంటే.. డిక్లరేషన్ చెక్‌బాక్స్‌ను క్లిక్ చేసి సబ్‌మిట్ చేయాలి. ఆ తర్వాత ఈ పోర్టల్ నుంచి ఆధార్ ఈసైన్ గేట్‌వేకు వెళ్తుంది. అక్కడ మీ ఆధార్ నంబరు నమోదు చేసి, ఆధార్‌తో అనుసంధానమై ఉన్న మొబైల్ నంబరును ఓటీపీతో ధ్రువీకరించుకోవాలి. దీంతో డిజిటల్ సంతకం ప్రక్రియ పూర్తవుతుంది.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. తెలంగాణ ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టులు

నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో ఖాళీగా ఉన్న 1,500 కండక్టర్ పోస్టుల భర్తీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామక ప్రక్రియను ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా చేపట్టబోతుండగా... చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణలో పర్మినెంట్ (శాశ్వత) ప్రాతిపదికన కండక్టర్ ఉద్యోగాలను భర్తీ చేస్తుండటం విశేషం. ఈ నోటిఫికేషన్‌లో అభ్యర్థులకు ఊరటనిచ్చే అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఉద్యోగాలకు ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించడం లేదు. కేవలం టెన్త్ క్లాస్ లో సాధించిన మార్కుల శాతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు. ప్రభుత్వం నిర్దేశించిన రోస్టర్ విధానం, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థుల మెరిట్ లిస్ట్‌ను సిద్ధం చేసి నేరుగా ఎంపిక ప్రక్రియ చేపడతారు. ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండానే ప్రభుత్వ ఉద్యోగం సాధించే సువర్ణావకాశం కావడంతో నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో పర్మినెంట్ బేసిస్‌పై కండక్టర్ పోస్టులను భర్తీ చేయడం ఇదే మొదటిసారి. గత కొన్నేళ్లుగా చాలా మంది ఉద్యోగులు రిటైర్ కావడంతో ఖాళీలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఇప్పటివరకు తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే బస్సులను నడిపించారు. ఇప్పుడు నేరుగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి అనుమతి రావడంతో ఆర్టీసీ రూపురేఖలు మారనున్నాయి. అయితే, అఫీషియల్ నోటిఫికేషన్ విడుదలకు ముందు ఒక చిన్న సాంకేతిక సమస్య ఎదురైంది. గతంలో ఎస్ఎస్‌సీ బోర్డు మార్కుల విధానాన్ని అమలు చేయగా.. ఆ తర్వాత కొన్నేళ్ల పాటు జీపీఏ (GPA) గ్రేడింగ్ విధానాన్ని తెచ్చింది. మళ్లీ ఇటీవల మార్కుల విధానాన్ని కొనసాగిస్తోంది. దీనివల్ల అప్లై చేసుకునే అభ్యర్థుల్లో కొందరికి మార్కులు, మరికొందరికి కేవలం గ్రేడింగ్ మాత్రమే సర్టిఫికేట్లలో ఉన్నాయి. దీంతో జీపీఏ గ్రేడింగ్‌ను మార్కుల శాతంలోకి ఎలా కన్వర్ట్ చేయాలి? ఇరు విధానాల అభ్యర్థులను సమానంగా ఎలా అంచనా వేయాలనే దానిపై స్పష్టత ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు ఎస్ఎస్‌సీ బోర్డుకు లేఖ రాశారు. బోర్డు నుంచి ఈ మార్గదర్శకాలు అందిన వెంటనే కండక్టర్ ఉద్యోగాల అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

# విశాఖలో కియాఎక్స్‌పోర్ట్ సెంటర్, శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ యూనిట్

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఐదో రోజు (గురువారం) ఆయన పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. సియోల్‌లో కియా మోటార్స్ గ్లోబల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టే హన్ లీ, ఇతర ఉన్నతాధికారులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ మార్కెట్ల కోసం విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, సెమీకండక్టర్స్, ఓఎల్ఈడీ డిస్‌ప్లే పరికరాల తయారీ సంస్థ సునిక్ సిస్టమ్ సీఈవో ఎస్. డబ్ల్యూ. చుంగ్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో డిస్‌ప్లే పరికరాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇందుకు ముందుకొస్తే జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా లోకేశ్.. దక్షిణ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్‌హే సిసిలియా చుంగ్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో అమలు చేస్తున్న 3S (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని వివరించారు. ఏపీకొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో కోరారు.

# భారత్‌తో వాణిజ్య బంధం.. కీలక అడుగు వేసిన లక్సన్

(మొదటిపేజీ తరువాయి)

మీడియాలో స్పందిస్తూ "భారత్‌తో వాణిజ్య ఒప్పందం న్యూజిలాండ్ వ్యాపారాలకు కొత్త దారులు తెరుస్తుంది" అని పేర్కొన్నారు. భారత్ వేగంగా విస్తరిస్తున్న వినియోగదారుల మార్కెట్‌గా మారుతోందని తెలిపారు. ఈ ఎఫ్‌టీఏ తమ దేశ ఆర్థిక ప్రయోజనాలకు కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై రేపు, ఎల్లుండి న్యూజిలాండ్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని న్యూజిలాండ్‌కు అధికారిక పర్యటన నిమిత్తం వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని మోదీ తెలిపారు. 2025 మార్చిలో భారత్‌కు వచ్చిన లక్సన్ పర్యటన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 27న భారత్, న్యూజిలాండ్ మధ్య కీలక ఎఫ్‌టీఏపై తుది నిర్ణయం తీసుకున్నారు. దీన్ని "తరతరాలకు ఉపయోగపడే అవకాశం"గా లక్సన్ అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతున్న వేళ ఆ ప్రయాణంలో భాగస్వామ్యం కావడానికి ఈ ఒప్పందం న్యూజిలాండ్‌కు తోడ్పడుతుందని ఆయన అన్నారు. అటు, భారత్‌న్యూజిలాండ్ సంబంధాల్లో ప్రవాస భారతీయుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని మోదీ గుర్తుచేశారు. న్యూజిలాండ్‌లో వివిధ రంగాల్లో రాణిస్తున్న భారతీయులను కలవాలని తాను

# హెచ్‌ఐవీ కట్టడికి కొత్త వ్యాక్సిన్.. ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు!

హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నివారణలో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వ్యాక్సిన్ దిశగా శాస్త్రవేత్తలు కీలక పురోగతి సాధించారు. ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేసిన ఒక కొత్త వ్యాక్సిన్, కోతుల వంటి ప్రైమేట్లపై జరిపిన పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ వ్యాక్సిన్ ద్వారా అత్యంత శక్తివంతమైన, విస్తృత స్థాయిలో పనిచేసే యాంటీబాడీలు ఉత్పత్తి అయినట్లు పరిశోధకులు తెలిపారు. ఈ ఫలితాలు ప్రఖ్యాత 'నేచర్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ వ్యాక్సిన్‌ను లా జొల్లా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇమ్యునాలజీ, స్క్రిప్స్ రీసెర్చ్, మరియు ఇంటర్నేషనల్ ఎయిడ్స్ వ్యాక్సిన్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఇది నేరుగా వైరస్‌పై దాడి చేసే బదులు, మన రోగనిరోధక వ్యవస్థలోని 'బి' కణాలకు దశలవారీగా శిక్షణ ఇస్తుంది. దీనివల్ల, నిరంతరం రూపాంతరం చెందే హెచ్‌ఐవీలోని అనేక రకాలను గుర్తించి, నిర్వీర్యం చేయగల శక్తివంతమైన యాంటీబాడీలు తయారవుతాయి. హెచ్‌ఐవీ తన రూపాన్ని మార్చుకుంటూ, రక్షణ కవచాలను ఏర్పరచుకోవడం వల్ల ఇప్పటివరకు వ్యాక్సిన్ అభివృద్ధి చేయడం సవాలుగా మారింది. అయితే, ఈ కొత్త విధానం ఆ అడ్డంకులను అధిగమించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. జంతువులపై ఇంతటి సానుకూల ఫలితాలు రావడం ఇదే మొదటిసారని వారు పేర్కొన్నారు. ఈ ప్రయోగాల విజయంతో, ఇదే తరహా వ్యూహాలతో మానవులపై క్లినికల్ ట్రయల్స్ కూడా ప్రారంభమయ్యాయి. అయితే, మనుషుల్లో దీని భద్రత, సమర్థతపై పూర్తిస్థాయి డేటా రావడానికి మరికొంత సమయం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల

హైదరాబాద్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించడమే తన వ్యక్తిగత కల అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. క్రీడా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'తో పాటు గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో కలిసి యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌ను తిరిగి ఒక ప్రధాన క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రస్థానంలో ఇదొక కీలక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 1990 నుంచి 2004 మధ్య కాలంలో హైదరాబాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిందని, అయితే గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో అటువంటి మెగా ఈవెంట్లు జరగకపోవడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో నూతన క్రీడా విధానాన్ని రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగానే వచ్చే నవంబర్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. అపారమైన జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్ పతకాల సాధనలో వెనుకబడి ఉండటంపై రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానపరమైన లోపాలే ఇందుకు ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. చిన్న వయసులోనే ప్రతిభావంతులను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఉపాధికి, ఉజ్వల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. 2036 ఒలింపిక్స్‌కు హైదరాబాద్ తరఫున బిడ్ దాఖలు చేయాలని లేదా భారత్‌కు ఆ అవకాశం దక్కితే కనీసం కొన్ని క్రీడా విభాగాలనైనా ఇక్కడ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే గచ్చిబౌలి స్టేడియాల ఆధునికీకరణ, నూతన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. ఆస్ట్రేలియాలో స్పందించిన ప్రధాని మోదీ

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్న నేపథ్యంలో, సమస్యల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే ఏకైక మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన, గురువారం మెల్‌బోర్న్‌లో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు పాల్పడటంతో, అమెరికా ప్రతిగా సైనిక చర్యలు చేపట్టింది. ఇరాన్‌కు చెందిన బుషెహర్, చాబహార్ సహా పలు తీర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ దాడులతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిణామాలపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన మోదీ, "ప్రపంచంలో కొనసాగుతున్న ఏ వివాదానికైనా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుంది" అని స్పష్టం చేశారు.

# మెట్రో1లో వాటాపై కేంద్రం ఆసక్తి!

హైదరాబాద్: మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్‌లో వాటా తీసుకోవాలని కేంద్రం ఆసక్తి చూపిస్తోందా... అందుకే ప్రాజెక్ట్ విలువను మరోసారి మదింపు చేయిస్తోందా... అవుననే అంటున్నారు అధికారులు. కేంద్రంతో జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలిస్తే ఇదే అనిపిస్తోందనీ చెబుతున్నారు. మెట్రోలోని ఫేజ్ 1, ఫేజ్ 2లు వేర్వేరు యాజమాన్యాల కింద ఉంటే నిర్వహణలో సమస్యలు వస్తాయని అభ్యంతరం చెబుతోందని, ఒకే యాజమాన్యంలో ఉంటే మేలని సూచిస్తోందని తెలిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం...

**అప్పుడు చూద్దామన్న రాష్ట్రం...**

మెట్రో ఫేజ్ 1లోని ఎల్‌అండ్‌టీ వాటాను 100% కొనుగోలు చేశాక రాష్ట్ర ప్రభుత్వం దానికి పూర్తిస్థాయి యాజమాని అవుతుంది. విస్తరణలో భాగంగా చేపట్టనున్న ఫేజ్ 2ను కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్టుగా ప్రతిపాదించారు. నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ సమయంలో సమన్వయ సమస్యలు వస్తే ఎలా పరిష్కరిస్తారంటూ కేంద్ర ప్రభుత్వం గతంలో అడిగింది. రెండోదశ పూర్తయిన మూడేళ్ల తర్వాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక అవగాహనకు రావొచ్చని రాష్ట్రం సమాధానమిచ్చింది. కేంద్రం మాత్రం రెండు దశల ప్రాజెక్టులూ ఒకే యాజమాన్యం కింద ఉండాలని భావిస్తోంది. దేశంలోని అన్ని మెట్రో రైళ్లు ఇదే విధానంలో నడుస్తున్నాయని గుర్తుచేస్తోంది. అందుకే మొదటిదశలో భాగస్వామి కావాలని ఆసక్తి చూపిస్తోందని సమాచారం. అదే జరిగితే... మెట్రోకి హైదరాబాద్‌లో ఉన్న 269 ఎకరాల భూములు, మాల్స్, ఇతరత్రాలన్నీ ఉమ్మడి ఆస్తులుగా మారతాయి.

**ఉపయోగం ఏమిటంటే...**

కేంద్ర ప్రభుత్వం వాటాదారుగా చేరితే ఇదివరకు ఐఆర్‌ఎఫ్‌సీ ఇస్తానని చెప్పిన 3.5 నుంచి 4 శాతానికంటే తక్కువ వడ్డీకే రుణాలు వచ్చే అవకాశం ఉంటుంది.

మెట్రో ఫేజ్ 1 నిర్వహణలో నష్టాలు రావడానికి ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న రూ.940 కోట్ల వడ్డీలు ఒక కారణం. తక్కువ వడ్డీకి రుణాలు తెస్తే ఈ భారం తగ్గుతుంది. గతంలో ఎల్‌అండ్‌టీ మెట్రో రైలు (హైదరాబాద్) లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.900 కోట్ల వడ్డీలేని రుణాన్ని(సాఫ్ట్‌లోన్) ఇచ్చింది. మదింపులో ఈ మొత్తాన్ని మినహాయించడానికి రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించింది. ఇది కూడా మెట్రో మొదటిదశ విలువను తిరిగి మదింపు చేసేందుకు ఒక కారణమని సమాచారం.

**సంయుక్త ప్రాజెక్టుల్లో వాటాలు ఇలా...**

మెట్రో రైలు చట్టంలో ఇటీవల చేసిన మార్పుల ప్రకారం... సంయుక్త ప్రాజెక్టుల్లో కేంద్రం వాటా 20%, రాష్ట్రం వాటా 20%, రుణాల ద్వారా 60% నిధులను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. కేంద్రం వాటా 20% అని చెబుతున్నా భూసేకరణ, నిర్మాణ సమయంలో వడ్డీల ఖర్చును రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. అప్పుడు కేంద్రం వాటా 18 శాతమే ఉంటుందని సమాచారం.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

*** బీసీ హక్కుల సాధన సమితి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు భీమనాథుని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు సుమారు రూ.8,000 కోట్లు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు ఖ్యాతరాజు సతీష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మండలంలో రూ.48 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

*** గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,.ప్రజా స్ఫూర్తి: భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ.48లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం ప్రారంభించారు. పంబపూర్‌లో రూ.9 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, గొల్లబుద్ధారంలో రూ.9 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, శ్యామ్‌నగర్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మొరంచపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే రాష్ట్ర అభివృద్ధికి పునాదులని పేర్కొంటూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, నాణ్యతతో అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల కు అడ్డువస్తున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

**- పరిశీలిస్తున్న ఏడి హేమ చంద్రబాబు , ఏఈ నరసింహారావు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని చుంచుపల్లి మండలంలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సిబ్బంది నేడు వివిధ ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారి వెంబడి విద్యుత్ తీగల కు అడ్డువస్తున్న చెట్ల కొమ్మలను నరికిస్తున్నారు . చెట్ల కొమ్ములను తొలగించుటను ఏఈ నరసింహారావు తో కలిసి ఏడి హేమచంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ వర్షాకాలంలో చెట్ల కొమ్మలు గాలికి విద్యుత్ తీగలుకు తగిలి విద్యుత్ ట్రిప్ అయ్యే అవకాశం ఉంది కావున తీగలకు అడ్డువస్తున్న కొమ్మలను నరికిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులు శ్రీ జె.జీవన్ కుమార్ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ కోర్టు కేసుల పురోగతిపై చర్చించారు. కేసుల త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు న్యాయ ప్రక్రియ మరింత వేగవంతం అయ్యేలా జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల పాల్గొన్నారు.

# "రోబోటిక్స్‌తో గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్య విప్లవం

*** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వినూత్న ముందడుగు**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), మెదక్ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ జ్ఞానాన్ని పంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ తెలిపారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ పాఠాలు బోధిస్తూ, వారిలో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కరణ సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో రోబోటిక్స్‌కు విశేష ప్రాధాన్యం పెరుగుతోంది. కృత్రిమ మేధస్సు (AI), ఆటోమేషన్, డిజిటల్ టెక్నాలజీ వంటి రంగాల్లో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు చిన్న వయస్సులోనే రోబోటిక్స్ పరిజ్ఞానం అందించడం అత్యవసరం. ఇది భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడమే కాకుండా, దేశ అభివృద్ధికి దోహదపడే నైపుణ్యాలను పెంపొందిస్తుంది. హైదరాబాద్‌లోని సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ భౌతిక శాస్త్ర విభాగం కుదుర్చుకున్న పరస్పర ఒప్పందం (MoU) మేరకు, భౌతిక శాస్త్ర విద్యార్థులకు రోబోటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ అందించబడింది. ఈ శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా విద్యాశాఖ మార్గదర్శకత్వంలో మెదక్ జిల్లాలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో రోబోటిక్స్ పాఠాలు బోధిస్తూ, పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనను



పెంపొందిస్తున్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని "రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్"గా పిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేకు వేగం..
## ప్రతి జిల్లాలో 70గ్రామాల్లో తొలి దశ ప్రారంభం



జనగామ, ప్రజాస్ఫూర్తి : భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. డీజీపిఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించి ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు వెల్లడించారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, వారికి ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అనంతరం గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పనులను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం పై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావించిన లోకేష్ కుమార్, ఏ దరఖాస్తు కూడా 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ మన్యం కొండ, డి సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రామాల అవసరాలే అభివృద్ధికి
## ప్రాతిపదిక.. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి

**: ఎమ్మెల్యే గండ్ర**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: గ్రామాల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలు, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు..ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేస్తూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని పేర్కొన్న ఆయన, ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమంలోనూ చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ/ఎటిసిలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

*** ఐటిఐ ప్రిన్సిపల్ గుమ్మకొండ శ్రీనివాసులు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లాలోని మెదక్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ), ఎటిసిలలో 202627 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని మెదక్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ గుమ్మకొండ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి రకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, https://iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు తమ ఎస్ఎస్సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికెట్లను స్పష్టంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని ఆధార్ లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు. 1.ఎలక్ట్రిషియన్, 2.ఫిట్టర్, 3.మెకానిక్ డీజిల్, 4.డ్రాఫ్ట్మన్ సివిల్, 5.కోపా, ఎటిసి ట్రేడ్లు 1.ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 2.సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్, 3.ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యు ఫాక్చరింగ్ టెక్నీషియన్, 4.మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమే షన్, 5.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, 6.వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను అప్షన్ లు గా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పని వేళల్లో ఉదయం 10:00నుండి సాయంత్రం 5:00వరకు నేరుగా ప్రభుత్వ ఐటిఐ/ఎటిసి, మెదక్ కార్యాలయాన్ని సంప్రదించగలరు.

# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కుని జి ల్లా కేంద్రంలో గురువారం ఘనం గా వేడుకలు నిర్వహించారు.నెహ్రూ పార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు కళాశా ల విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కా ర్యవర్గ సభ్యుడు జీవన్ జెండాను ఆవి ష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో ముందుకు సాగుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు హృతిక్, సంతోష్, కార్యకర్తలు, కళాశాల విద్యార్థు లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# హైర్ బస్సు చోరీ....
## రూ.20 లక్షల వాహనం అదృశ్యం

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలో పార్క్ చేసి ఉంచిన హైర్ బస్సు చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కురుమవాడకు చెందిన వ్యా పారి గంట గోపికృష్ణారెడ్డి జనగామ పో లీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యా దు వివరాల ప్రకారం.. గత ఏడాది అం బాల సంతోష్ వద్ద నుంచి TS 27 T 7 231 నంబర్ గల అశోక్ లేలాండ్ బస్సు ను కొనుగోలు చేసిన గోపికృష్ణా రెడ్డి,దా నిని TGSRTC జనగామ డిపోలో హైర్ బస్సుగా నడుపుతున్నారు. బుధవారం రాత్రి విధులు ముగిసిన అనంతరం డ్రై వర్ మనోహర్ బస్సును పట్టణ చౌరస్తా సమీపంలోని ఆర్టీసీ పెట్రోల్ బంక్ పక్క న పార్క్ చేసి తాళాలు యజమానికి అ ప్పగించాడు. గురువారం ఉదయం వి ధులకు వెళ్లిన డ్రైవర్ బస్సు కనిపించ కపోవడంతో వెంటనే యజమానికి స మాచారం అందించాడు. అనంతరం యజమాని, డ్రైవర్ కలిసి పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ బస్సు ఆచూకీ లభించలేదు. సుమారు రూ.20 లక్షల విలువైన బస్సును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సును గుర్తించి తిరిగి అప్పగించడంతో పాటు నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# సర్పంచుల ఆత్మగౌరవం కోసం ఐక్యం గా పోరాడాలి

**- గోపగోని శ్రీధర్ గౌడ్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఐక్యంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గోపగోని శ్రీధర్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా సర్పంచుల చైతన్య సదస్సులో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మేజర్ గ్రామ పంచా యతీలకు రూ.10 లక్షలు, మైనర్ గ్రా మ పంచాయతీలకు రూ.5 లక్షలు కేటా యించాలని, రాష్ట్ర బడ్జెట్ లో గ్రామ పం చాయతీలకు 50 శాతం నిధులు ఇవ్వా లని డిమాండ్ చేశారు. గ్రామాల్లో వసూ లు చేస్తున్న మైనింగ్, స్టాంప్ డ్యూటీ ప న్నులను గ్రామ పంచాయతీలకు బదిలీ చేయాలని, ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్‌ను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ మాజీ అధ్యక్షులు మెట్టుపల్లి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్ష లు అశోక్‌రావు, రాష్ట్ర మాజీ ఎంపీపీల సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, పంచాయ తీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి సిద్ధా ర్థ, రాష్ట్ర కార్యదర్శి వెంకట్, జిల్లా అధ్య క్షులు రాకేష్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్య దర్శి సంపత్ నాయక్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా సర్పంచులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

*** తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్***



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; మానవత్వాన్నీ మంటగలిపే ఈ ఘటన సభ్య సమాజం సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.అమానుష చర్య మహిళా చట్టాలు, ఫోక్సో చట్టాలు ఉన్నాగాని వాటిని పాలకులు సరిగా అమలు చెయ్యకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని, శ్రీ గంగానగర్లో నిరుపేద బాలిక పాఠశాలకు వెళ్లి ఆటోలో వస్తుండగా ఆటోవాడు మైనర్ బాలికను తీసుకెళ్లి లాడ్జిలో అమ్మేయడం, ఆమెపై ఐదు రోజులు సామూహిక అత్యాచారం చేస్తూ లాడ్జిలను మారుస్తూ నిరుపేద మైనర్ బాలికపై 30 మంది పైగా కామాంధులు అత్యాచారం జరిపిన వారిని తక్షణమే ఉరి తీయాలి. ఒక వైపు భేటీ బచావో, బేటి పడావో అనే పథకాలు పెడుతూ నిత్యం దేశంలో జరుగుతున్న అత్యాచారాలు, మానభంగాలు రోజు,రోజుకు జరగడం విచారకరం.వెంటనే అత్యాచారం గురైన నిరుపేద బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ మానవ మృగాలను, కామందులను ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పి ఉరితీయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇలాంటి సంఘటనలు జరగకుండా పాలకవర్గాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అత్యాచారానికి గురైన ఆ బాలికకు వారి కుటుంబాన్ని తక్షణమే ఆదుకొని న్యాయం చేకూర్చాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక డిమాండ్ చేస్తున్నది.

# జన జాగరణ యాత్రకి జేఏసీ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ మద్దతు

* **సిపిఎస్ రద్దు – ఓపీఎస్ అమలుకై చేపట్టిన జన జాగరణ యాత్రను విజయవంతం చేయండి. టీఎన్జీవో స జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన జన జాగరణ యాత్రను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలుపడం జరిగింది.మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వద్దే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను ఏకం చేయడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూలై 11న భద్రాద్రి జిల్లాలో ప్రారంభమయ్యే ఈ యాత్ర జూలై 12, ఆదివారం ఉదయం 9 గంటలకు మహబూబాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పెన్షనర్ల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, సిపిఎస్ రద్దు – ఓపీఎస్ అమలు వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి బలంగా వినిపించేలా యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జన జాగరణ యాత్రకి మద్దతు ప్రకటించడం జరిగినది.తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి మాట్లాడుతూ ఈనెల 12న మహబూబాబాద్ కేంద్రంలో జరిగే జన జాగరణ యాత్రకి అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకురాలు గీత, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా,టిఆర్టిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజ్ ,తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పట్నం సత్యనారాయణ ఎస్సీ, ఎస్టీ సంఘం అధ్యక్షులు వీరస్వామి, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగమణి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోనబోయిన రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఆవు నూరి రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ జిల్లా కోశాధికారి కొప్పుల నాగరాజు, కలెక్టర్ కార్యాలయం కన్వీనర్ మైస రోహిత్, మండల అధ్యక్షులు వీరన్న, రాచకొండ ఉపేందర్, బిక్షపతి, లింగారెడ్డి, మహేందర్ , సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

# మాలపల్లిలో బోర్ వెల్ రీఛార్జ్ పిట్‌కు శ్రీకారం

* **అభివృద్ధి పనులను పరిశీలించిన డీఆర్డీఓ జయదేవ్ ఆర్య**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బోర్వెల్ రీఛార్జ్ పిట్ మార్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారి బోర్ వెల్ రీఛార్జ్ పిట్‌ను మార్కింగ్ చేసి, వృథాగా పోతున్న వర్షపు నీటిని ఈ పిట్ ద్వారా భూమిలోకి ఇంకేలా చేయడం వల్ల భూగర్భ జలాలు పెరిగి బోరుబావులకు నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే గ్రామంలో మురుగునీరు నిల్వగా ఉన్న మోరీ కాలువ వద్ద మ్యాజిక్ డ్రెయిన్ నిర్మించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్న రాజు , ఏపీఓ పద్మ, ఈసీ పరుశరాములు, పంచాయతీ కార్యదర్శి దివ్య ఉపసర్పంచ్ బత్తుల శ్రీనివాస్ ఈజీఎస్ టీఏ భాస్కర్ వార్డు సభ్యులు బత్తుల వీరస్వామి సొల్లు రజనీకాంత్ గుండాల ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక సిబ్బంది అనిల్ సారయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిగోరి తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

* **సాదాబైనామా దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారానికి ఆదేశాలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: కొత్తపల్లిగోరి తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ పనితీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసిన ఆయన, పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా బల్క్ ల్యాండ్ వివాదాలు, సాదాబైనామా దరఖాస్తుల పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్, అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాదాబైనామా ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం నిజాంపల్లి గ్రామంలోని 285, 286 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమ, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

* **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
* **తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక**
* **9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**
* **తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి**
* **150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి 11 వేల మంది రైతుల హాజరు**
* **మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావ**



ప్రజాస్ఫూర్తి/ఖమ్మంజిల్లా : రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందన్నారు. ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరన్నారు. రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ* ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు. ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియా ను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ* వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ* మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ* ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, 'రైతు ఆశీర్వాదం' పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామానికి అవసరమయ్యే పనులు మాత్రమే చేపట్టాలి

* **సర్పంచ్ లకు కలెక్టర్ ఆదేశాలు.**



నల్లగొండ ప్రజాస్ఫూర్తి : గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామానికి అవసరమయ్యే పనులు మాత్రమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కోరారు .గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" పై ఉదయాదిత్యభవన్ లో గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 8 మండలాలకు చెందిన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు హాజరైన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో వివిధ పథకాల కింద పలు రకాల పనులు చేసేందుకు అవకాశం ఉందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన "వికసిత్ భారత్ జి రామ్ జి" పథకం కింద అనేక పనులు చేపట్టవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామాలలో కమ్యూనిటీ హాళ్లు, రూరల్ హెల్త్ కేంద్రాలు, వెటర్నరీ భవనాలు, గ్రామీణ లైబ్రరీలు, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ లాబరేటరీలు, ఆట స్థలాలు, సోలార్ లైట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు, గ్రామీణ బస్టాండ్ల వంటివి వి బి రాంజీలో చేపట్టవచ్చన్నారు. గ్రామ స్థాయిలో ఆస్తులను సృష్టించే విధంగా పనులు చేపట్టాలని చెప్పారు. ఈ పథకం కింద చేపట్టే పనులపై గ్రామంలో అందరితో చర్చించిన మీదట 5 నెలల్లో పూర్తి చేసేలా పనులను చేపట్టాలన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం లేనందున రైతులు, రైతు కూలీలు, పనిలేని వారికి ఈ పథకం కింద పని కల్పించవచ్చన్నారు. చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని, నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, గత సంవత్సరం ఉపాధి హామీ పథకంలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద జిల్లాకు 35 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని, గ్రామపంచాయతీకి సంబంధించి ఆస్తులు సృష్టించేలా పనులు చేపట్టాలన్నారు. విద్యుత్తు వినియోగానికి బదులుగా సోలార్ విద్యుత్తును ఉపయోగించేలా చూడాలని ఆయన చెప్పారు. అలాగే గ్రామ సమృద్ధి ప్రణాళికలు, మహిళా సంఘాల పనులు, నీటి సంరక్షణ, శానిటేషన్, స్వచ్ఛభారత్ టాయిలెట్ల నిర్మాణం వంటివి కూడా చేపట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల సందేహాలను జిల్లా కలెక్టర్ తీర్చారు. కాగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, వికసిత్ భారత్ జి రామ్ జి పథకంపై గ్రామ సమృద్ధి ప్రణాళికలు, మహిళా సంఘాలు, స్వచ్ఛభారత్, ఇతర అంశాలపై వివరించారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ,జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉదయం సమావేశంలో చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏ పల్లి ,గుడిపల్లి మండలాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీడీవోలు హాజరుకాగా, మధ్యాహ్నం నిర్వహించిన సమావేశానికి శాలిగౌరారం, అనుముల, గుర్రంపోడు, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం మండలాల చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.

# చిలుకోడు గ్రామంలో అరుణోదయ నాగన్న సంతాపసభ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; అరుణోదయ సాంస్కృతిక సేనాని, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభ గురువారం డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామ సెంటర్లో గ్రామ కార్యదర్శి కామ్రేడ్ బాలెం వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ నాగన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ లింగన్న మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన విప్లవ గాయకుడు,పాటల ఊట కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. విలాసవంతమైన జీవితాన్ని గడిపే అవకాశాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ తృణప్రాయంగా తిరస్కరించి పేద ప్రజల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ నాగన్న అని వారు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని స్వయంగా గత ప్రభుత్వం ఆహ్వానించినా, ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలనే సంకల్పంతో ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన అరుదైన విప్లవకారుడని పేర్కొన్నారు. జులై 12న మహబూబాబాద్ లో నిర్వహించే నాగన్న సంస్మరణ సభకు ప్రజలు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామ పాపయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం డోర్నకల్ మండల కార్యదర్శి కామ్రేడ్ కర్ణం చిలుకా రెడ్డి అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు నాగు బండి భాస్కర్ లు మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండు నాగన్న, చింతల వాసయ్య, చాతరాజుపల్లి మల్లయ్య ,రాసాల ఎల్లయ్య, గుండు శ్రీను, బిక్షం, తాళ్లూరి వెంకటేశ్వర్లు, యాస రాఘవేందర్, యాస పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి

* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అన్నారు. గ్రామ పంచాయతీ-సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో మెదక్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యా మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

* **గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలి**

ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

* **పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత**

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

* **ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితరాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.

* **జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి కల్పన**

జీ రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విద్యారావ్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీపీఓ యాదయ్య,, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

**: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ పాఠ శాలలను కార్పొరేట్ స్థాయికి దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అత్యాధుని క సౌకర్యాలు, పౌష్టికాహారం అందిస్తు న్నందున వాటిని ప్రతి విద్యార్థికి చేరేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచే యాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం సమీకృ త కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం పోషణ, విద్యార్థుల నమోదు, వి ద్యా కార్యక్రమాలపై మండల విద్యా శా ఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జి ల్లా లో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమై న విద్య, పౌష్టికాహారం అందించేందుకు అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమా లను ప్రగతి పోర్టల్‌లో నమోదు చేసి రా ష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచిం చారు. బడిబాట కార్యక్రమంలో నమో దైన విద్యార్థుల వివరాలను వెంటనే యుడైస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 9 వేల మంది వి ద్యార్థులను చేర్పించేందుకు కృషి చేస్తా మని మండల విద్యాశాఖ అధికారులు కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ఆన్ అకాడ మీ, ఫాస్ట్ మ్యాథ్స్, విద్యా ప్రణాళిక చ ట్రం వంటి కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేసి, ప్రభుత్వ పాఠశాల ల్లో ఉన్న సౌకర్యాలపై ప్రజలకు అవగా హన కల్పించి విద్యార్థుల నమోదు పెం చాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థు లను తమ సొంత పిల్లలుగా భావించి నాణ్యమైన విద్య అందించడంతో పా టు తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడ కుండా విద్యాశాఖ అధికారులు పనిచే యాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్ చార్జి ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా, మండల విద్యాశాఖ అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ బాక్స్ కల్వర్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామ సమీపంలోని బునాదిగాని కాలువపై కొనసాగుతున్న బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నిర్మాణ నాణ్యతపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బునాదిగాని కాలువ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతుల వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. కాలువ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని, భూసేకరణ పూర్తయిన వెంటనే మిగిలిన నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులను ఆగస్టు 10వ తేదీలోగా పూర్తి చేసి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనుల్లో మరింత వేగం పెంచాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పనుల కారణంగా ప్రజలు, రైతులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, పనులు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో సాగునీటి వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి, సాగునీటి అందుబాటును మెరుగుపరిచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగు ఉపేంద్ర శర్మ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



ప్రజాస్ఫూర్తి, జన్నారం: ఉద్యోగ జేఏసీ గంగు ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దౌలతాబాద్ వాసుదేవ శర్మ వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు పెరంబుర్రి శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి సీతారామ శర్మ, రాష్ట్ర నాయకులు భీమేష్ శర్మ,శ్రీకోటి జలెంధర్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సోదరులకు ఈరోజు ధూపదీప నైవేద్యం స్కీము రావడానికి మరియు చిన్న తరహా ఆలయాల అర్చకులకు రః.2500నుంచి 10వేల వరకు అలాగే ఐడి కార్డ్స్ హెల్త్ ఇన్సూరెన్స్, మరణించిన ధూపదీప అర్చకులకు ఎక్స్ గ్రేషియా తీసుకురావడానికి ముఖ్యకారకుడు గంగు ఉపేంద్ర శర్మ అని అటువంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాసుధర్వశర్మ అర్చక లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనియెడల ఆయనపై చర్యలు తీసుకోవడానికి అర్చకులంతా ఏకతాటిపై నిలుస్తామని తెలిపారు.

# వ్యక్తిగతంగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

* సొసైటీలతో సంబంధం లేకుండా ఇచ్చేలా కృషి
* న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉంటాయని స్పష్టత
* సీఎంకు సూచిస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి హామీ
* టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ వినతిపై స్పందన



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం: సొసైటీలతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ గురువారం చింతకాని మండలం లచ్చగూడెంలో సమర్పించిన వినతిపత్రంపై డిప్యూటీ సీఎం స్పందించారు. మండలంలోని జగన్నాథపురంలో శుక్రవారం జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్న దృష్ట్యా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. దీనిపై స్పందించిన భట్టి... సొసైటీల ద్వారా అయితే న్యాయపరమైన చిక్కులు ఉంటాయి కాబట్టి, అవేవీ లేకుండా వ్యక్తిగతంగానో...బీపీఎల్ కోటాలోనో...మరో రకంగానో ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారు, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో టీడబ్ల్యూజేఎఫ్ పేర్కొంది. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయమై అనేక పర్యాయాలు గత, ప్రస్తుత ప్రభుత్వంలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తులు, పోరాటాలు నిర్వహించామని ఫెడరేషన్ నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం వెలుగుమట్ల, వీవీ పాలెం రెవెన్యూలో 23 ఎకరాలకు పైగా కేటాయిస్తూ జీవో ఇచ్చిందని, కానీ అది కార్యరూపం దాల్చలేదని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దీనిపై కొంత సందిగ్ధత ఏర్పడిందని న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసే విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ప్రకటనలు చేసి ఉన్నారని ప్రస్తావించారు. సొసైటీలతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు వ్యక్తిగతంగా ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ విషయంలో నాన్చివేత ధోరణి విడనాడాలని కోరారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని తమరి నియోజకవర్గానికి విచ్చేస్తున్న దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన, ఎప్పటి లోగా ఇండ్ల స్థలాలు ఇస్తారో...! నిర్దిష్టమైన తేదీతో సహా వెల్లడించేలా స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు రాంపుడి నాగేశ్వరరావు, కొత్త యాకేష్, మంకెన నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, టీబీజేఏ కెమెరామన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, అర్షద్, శరత్, నాయకులు సీహెచ్ ప్రసాద్, సురేందర్, గడ్డం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళల ఆర్థిక అభ్యున్నతికై స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు రుణాల పంపిణీ మీద జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో రివ్యూ నిర్వహించారు ముందుగా స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద రివ్యూ చేస్తూ స్త్రీ నిధి రుణాలకు సంబందించి ఎస్.హెచ్.జి సంఘాలు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి లో కొత్త సభ్యులను చేర్చుకోవాలని పొదుపులు చేసుకుని ఋణ అర్హత సాధించాలని వారంలో రెండు రోజులు రికవరీ డే గా పెట్టుకోని జిల్లాలో ఎన్ పి ఏ లేకుండా స్త్రీ నిధి లో బకాయిలను సక్రమంగా చెల్లించి పరపతి సాధించాలని కోరారు. సామాజిక పెట్టిబడి నిధి లో ఎలాంటి డ్యూ లేకుండా అధికారులు లోపాలను సరిచేసి ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండ చూడాలన్నారు.క్లస్టర్ స్థాయిలో, మండల లెవల్ లో మీటింగ్ పెట్టుకోని లోన్ రికవరీ మీద రివ్యూ చేయాలన్నారు. నిధులను దుర్వినియోగం చేసినట్లు సోషల్ అడిట్ లో తెలితే అట్టి వారికి నోటిస్ లు ఇచ్చి 15 రోజుల లోగ లోన్ రికవరీ చేయాలన్నారు. స్త్రీ నిధి సురక్ష ,లోన్ భీమా, ప్రమాద భీమా కి సంబందించిన పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. డిజిటల్ పేమెంట్ ను సద్వినియోగం చేసుకుని స్త్రీ నిధి లో లోన్ తీసుకున్న సభ్యురాలు వారి యొక్క నెలవారీ వాయిదాలను నేరుగా స్త్రీ నిధికి చెల్లించేలా మన స్త్రీ నిధి యాప్, పి ఓ ఎస్ పరికరాల ద్వారా, బి బి పి ఎస్,ఫోన్ పే ,గూగుల్ పే , పేటీఎం, పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లించాలని దీని ద్వారా మోసాలకు తావు ఉండదు అని తెలిపారు.స్త్రీ నిధి ద్వారా 30గ్రామాలలో నడుపబడుతున్న బ్యాంకు , స్త్రీ నిధి వాయిదాలు చెల్లింపులు,మీ సేవ ,సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ద్వారా పాడి పశువుల ,చేపల, గొర్రెల, మేకల, పౌల్ట్రీ (కోళ్ళ) పెంపకం యూనిట్లను ప్రోత్సహించడం, విభిన్నంగా ఆలోచించి వాటి అమలుకు రూపొందించాలని అన్నారు. పాడి పశువులు, చేపలు, కోళ్లు, లేదా గొర్రెల విక్రయం ద్వారా స్థిరమైన ఉపాధి ఆదాయం, వ్యాపార నిర్వహణపై మహిళలకు సంపూర్ణ అవగాహన ఎస్.హెచ్.జి ల సభ్యులకు అవగాహన కల్పించాలని, ఇలాంటి కొత్త జీవనోపాదులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు లింకేజీ ద్వారా ఋణ సౌకర్యం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ మధుసూధనరాజు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ ఎస్. మధుసూదన్,పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మెప్మా పి.డి. విజయ, స్త్రీ నిధి మేనేజర్ మారుతి, అసిస్టెంట్ మేనేజర్ వెన్నెల, నాగమణి, శ్రీలత, సంధ్య,స్త్రీ నిధి డైరెక్టర్ భద్రమ్మ ,జిల్లా సమైక్య,మండల సమైక్య అధ్యక్షులు,మండలాల ఏ పి ఏం లు,తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించాలి

**: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



జనగామ, ప్రజాస్ఫూర్తి : సూపర్ ఎల్ నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవ గాహన కల్పించి, సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా ప్రత్యా మ్నాయ పంటలను ప్రోత్సహిం చాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర మం త్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజుతో కలిసి అన్ని జిల్లాల కలెక్ట ర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ రాష్ట్రంలో జూలై 9నాటికి 15శాతం వర్షపాతం లోటు నమో దైంద ని, కృష్ణా, గోదావరి బేసిన్‌లలో నీటి నిల్వలు ఆందోళనకరంగా ఉన్నా యని తెలిపారు. జూలై 15తర్వాత జ లాశ యాల నీటి నిల్వలను సమీక్షించి రైతు లకు పంటలపై స్పష్టమైన మార్గద ర్శకాలు జారీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వర రావు నీటి లభ్యతకు అనుగుణం గా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించగా, మంత్రి దు ద్దిళ్ల శ్రీధర్ బాబు మహారాష్ట్ర, కర్ణాటక లో వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సం దీప్ కుమార్ ఝా సంబంధిత అధికా రులతో జిల్లాలో నీటి లభ్యత, ఖరీఫ్ పంటల సాగు పరిస్థితులపై సమీక్ష ని ర్వహించారు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసా య అధికారి అంబికా సోని, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

* **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనైనది. ఈ అవగాహన కార్యక్రమానికి 10 మండలాలకు సంబంధించి ఆలేరు, రాజపేట,యాదగిరిగుట్ట. బొమ్మలరామారం,తుర్కపల్లి,ఆత్మకూర్ (ఎం),మోటకొండూరు, గుండాల, అడ్డగూడూరు మరియు మోత్కూరు మండలాలకు చెందిన సర్పంచులు మరియు పంచాయితి కార్యదర్శులు మరియు అధికారుల కోసం జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సరిత డిప్యూటీ కమిషనర్, జెడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారులు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు ఎంపీ వోలు పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ డబ్ల్యు డిఈ లు ఏఈ లు సంబంధిత గ్రామాల సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల పెంపు 16వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగం (గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన,విబిజి రామ్‌జి చట్టం 2025, జల్ సిరి (నీటి సంరక్షణ కార్యక్రమం) మరియు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.

# సింగరేణిలో పర్యావరణ పరిరక్షణ భేష్.. గోలేటి ఓసిని త్వరగా ప్రారంభించాలి

**: ఎంపీ గోడం నగేష్**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగుర ఉపరితల బొగ్గు గనిని ఆదిలాబాద్ లోక్‌సభ ఎంపీ గోడం నగేష్, సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యుడు పాల్వాయి హరీష్ బాబు గురువారం ఘనంగా సందర్శించారు. గనికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎం.శ్రీరమేష్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు వ్యూ పాయింట్ నుండి ఉపరితల బొగ్గు గని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను, కార్మికులు పనిచేసే ప్రదేశాల (వర్కింగ్ ఫేస్) స్థితిగతులను జీఎం శ్రీరమేష్ ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం అభినందనీయమని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాడిచర్ల 2 బ్లాక్ కేటాయించడం చారిత్రాత్మకమని, ఇది ముమ్మాటికీ బీజేపీ ఘనతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గోలేటి ఉపరితల గని (ఓసి) పనులను త్వరితగతిన ప్రారంభించాలని సింగరేణి అధికారులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

# మద్యం మత్తులో కారుతో బీభత్సం.. ఇద్దరి మృతికి కారణమైన యువకుడు అరెస్ట్



పాలకుర్తి /జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధి లో మద్యం మత్తులో అతివేగంగా కారు న డిపి ఇద్దరి మృతికి కారణమైన నింది తుడు చీపురి రాహుల్ (22), బొమ్మెర గ్రామానికి చెందిన యువకుడిని పాల కుర్తి పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థా నం ఎదుట హాజరుపరచగా, కోర్టు రి మాండ్ విధించింది. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 7న సాయంత్రం గుడివా డ చౌరస్తా వద్ద నిందితుడు ఇన్నోవా కా రును మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడి పి స్ప్లె ండర్ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో పెంతల వెంకట లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, ఆ మె భర్తకు గాయాలయ్యాయి. అనంత రం అక్కడి నుంచి ఆగకుండా పారిపో యిన నిందితుడు కొద్దిసేపటికే గూడూ రు గ్రామంలో మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వడ్లకొండ రంజిత్ అక్కడి కక్కడే మృతి చెందాడు. రెండో ప్రమా దం తర్వాత కూడా పరారయ్యేందుకు ప్రయత్నించిన నిందితుడిని స్థానికులు బొమ్మెర గ్రామ సమీపంలో పట్టుకుని పాలకుర్తి పోలీసులకు అప్పగించారు. మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడం తో సీఐ జానకిరామ్ రెడ్డి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రి మాండ్‌కు తరలించారు. ఈ సందర్భం గా పోలీసులు మద్యం సేవించి వాహ నాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కేజీబీవీలు, మోడల్ స్కూల్ హాస్టళ్లకు రీటెండర్ నోటిఫికేషన్

జనగామ, ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ స్కూల్ బాలికల హాస్టళ్లు,పట్టణ నివాస పాఠశాల (యూ ఆర్ఎస్) లకు 2026-27 విద్యా సంవ త్సరానికి కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్ సరఫరా కోసం రీటెండర్ నోటి ఫికేషన్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. జన గామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి ని యోజకవర్గాల పరిధిలోని మొత్తం 20విద్యా సంస్థలకు ఆసక్తిగల సరఫరాదా రుల నుంచి టెండర్ దరఖాస్తులు ఆ హ్వానించారు. ప్రతి విద్యాసంస్థకు టెం డర్ ఫారం ధర రూ.2,000గా నిర్ణయిం చారు. కూరగాయలు, చికెన్,మటన్ స రఫరాకు ఒక్కో విద్యాసంస్థకు రూ.30 ,000, పండ్ల సరఫరాకు రూ.20,000 చొప్పున ఈఎండీ చెల్లించాల్సి ఉంటుం ది. టెండర్ ఫారాలు జూలై 10 నుంచి 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వర కు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల యంలో అందుబాటులో ఉంటాయి. సీ ల్డ్ టెండర్లను జూలై 16 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాల్సి ఉంటుంది. జూలై 17న జిల్లా కొనుగోలు కమిటీ (డీ పీసీ) సమక్షంలో టెండర్లను తెరవనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

* భూముల రీ సర్వే, నక్ష భూములపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ కార్యదర్శి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి *జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్* ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్ రోవర్స్,జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు.రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు.జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యు) కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ ఆర్.డి.ఓ, రాజేశ్వరి, తొర్రూరు ఆర్డీవో గణేష్, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ వినోద్ కుమార్, ట్రైనింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పోలీసుల పాత్ర కీలకం

* జన్నారం మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు



ప్రజాస్ఫూర్తి, జన్నారం: జన్నారం మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు దావుల మల్లేష్ జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ ని గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ సమాజంలో నేరాల నియంత్రణలో, శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జన్నారం పట్టణ అధ్యక్షులు కొండూకూరి ప్రభుదాస్,ఆదర్శ ఫౌండేషన్ ప్రెసిడెంట్ లింగంపెల్లి రాజలింగం, సామాజికవేత్త మామిడి విజేయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పునర్నిర్మాణం ఏబీవీపీ లక్ష్యం

* ఏబీవీపీ సిద్దిపేట జిల్లా మహిళా కన్వీనర్ మృదులయ




హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో జూలై 9 జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా నగరంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎబివిపి సిద్దిపేట జిల్లా మహిళా కన్వీనర్ మృదులయ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వంతో ప్రపంచములోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచిందని ఎబివిపి నినాదాలు నేడు దేశానికి విధానాలుగా మారాయిఅని కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దు కై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఎబివిపి దని, అక్రమ వలసదారుల ఏరివేతకు సేవ్ అస్సాం టుడే సేవ్ ఇండియా టుమారో అని అక్రమ వలసదారుల వల్ల ఏర్పడే జాతీయ భద్రత విషయంలో ఎబివిపి చేసిన ఉద్యమాలు నేడు ఈశాన్య రాష్ట్రాలు భారత్ తో బలంగా నిలుచుటకు ఆధారం అయిందని, తెలంగాణ, బెంగాల్, కేరళ మరియు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వామపక్ష విదేశీ కుట్రలను, నరహంతక నక్సలైట్ల తూటాలకు ఎదురించి, జాతీయ వాదాన్ని పెంపొందించటానికి భారత్ మాతాకి జై అంటూ అనేక మంది ఎబివిపి కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని, అటువంటి మహా వీరులు పుట్టిన గడ్డ తెలంగాణ. జాతీయ వాదాన్ని దేశభక్తిని విద్యార్థులను తెలియచేయడంలో ఎబివిపి కార్యకర్తలు నిరంతరం పనిచేస్తూ వస్తున్నారు, భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఎబివిపి 78 సంవత్సరాలుగా చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు, సిద్దిపేట జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షుడు బత్తుల సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శి రంజిత్, మిషన్ సాహసి కన్వీనర్ అశ్విని మహిళా కన్వీనర్ శిరీష, ప్రసన్న శరత్, శ్రావణ్, దినాకర్ అఖిల్, పూర్వచందర్ విద్యార్థి విద్యార్థినులు మరియు పూర్వ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

* ఈనెల 12న హుస్నాబాద్ లో గౌడ హక్కుల సాధన సభను విజయవంతం చేయండి.
* బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



అక్కన్నపేట, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను,గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గీత కార్మికులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి గీత కార్మికునికి పెన్షన్ విధానంతో పాటు ఐడి కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండలం కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 12న ఆదివారం చలో హుస్నాబాద్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి గీత కార్మికుల హక్కుల సాధనకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి గీత కార్మికులు ఈ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ గౌడ్,గౌడ సంఘ నాయకులు తాళ్లపల్లి మల్లేశం గౌడ్ జాగిడి మల్లేశం బత్తిని రాజు కోయాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నూతన సీఐగా కె. శ్రీధర్



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ సర్కిల్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా కె. శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు హుస్నాబాద్ సీఐగా విధులు నిర్వహించిన కొండ్రు శ్రీను వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు.నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించనున్న కె. శ్రీధర్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు పోలీసు అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కాగా బదిలీపై వెళ్తున్న కొండ్రు శ్రీను హుస్నాబాద్‌లో విధులు నిర్వహించిన కాలంలో శాంతి భద్రతల పరిరక్షణకు చేసిన సేవలను పలువురు ప్రశంసించారు.



## భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో
# అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

* ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలి
* రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: భూముల రీ సర్వే నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. డీజీపీఎస్ రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉం దని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని,స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవిన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డు అధికారి సుజాత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

* తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి*
* వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి*
* వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులతో పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి*



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు,రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని నీటి లభ్యత,పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఎస్ ఈ రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం తెచ్చిన సర్ ప్రక్రియతో ప్రజలకు ఇబ్బందులు

* ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి బిజెపి కుట్ర
* బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విమర్శ



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: భువనగిరి 94అసెంబ్లీ నియోజకవర్గంలోని 23, 21, 24వ వార్డు, బూత్ నంబర్లు 86, 89 పరిధిలో కొనసాగుతున్న సర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు అన్ని బూతుల ఇంచార్జ్ లు పాల్గొన్నారు. బూత్ లెవెల్ అధికారి అనిల్ నాయక్, ఆర్పి మంజుల, బొట్టు రాధలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు ప్రత్యక్షంగా 23వ వార్డు స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ఏర్పాటుచేసిన ప్రత్యేక బూతు వద్ద ఓటర్లకు నింపడంలో సహాయం చేశారు.ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సర్ విధానం వల్ల సాధారణ ఓటర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓటర్లకు ఏ విధంగానైనా తొలగించుటకు బిజెపి ప్రత్యక్ష ప్రణాళిక ద్వారా అవసరానికి మించిన పత్రాలు, క్లిష్టమైన ప్రక్రియ కారణంగా పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి పౌరుడికి సులభమైన విధానాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు తాము స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు నింపుతూ సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా సహకరించాలని కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి మజార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బండారు అశోకవర్ధన్, బర్రె క్రాంతికుమార్, భూషపాక మల్లేష్, బర్రె మోహన్, కర్కాల పోచయ్య తదితరులున్నారు.

## గంగు ఉపేంద్ర శర్మ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



ప్రజాస్ఫూర్తి, జన్నారం: ఉద్యోగ జేఏసీ గంగు ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దౌలతాబాద్ వాసుదేవ శర్మ వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు పెరంబుర్రి శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి సీతారామ శర్మ, రాష్ట్ర నాయకులు భీమేష్ శర్మ,శ్రీకోటి జలెంధర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సోదరులకు ఈరోజు ధూపదీప నైవేద్యం స్కీము రావడానికి చిన్న తరహా ఆలయాల అర్చకులకు రూ.2500నుంచి 10వేల రూపాయల వరకు అలాగే ఐడి కార్డ్స్ హెల్త్ ఇన్సూరెన్స్, మరణించిన ధూపదీప అర్చకులకు ఎక్స్‌గ్రేషియా తీసుకురావడానికి ముఖ్యకారకుడు గంగు ఉపేంద్ర శర్మ అని అటువంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాసుధర్వశర్మ అర్చక లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనియెడల ఆయనపై చర్యలు తీసుకోవడానికి అర్చకులంతా ఏకతాటిపై నిలుస్తామని తెలిపారు.

## కొత్తపల్లి చేనేత సహకార సంఘానికి నూతన పాలకవర్గం

లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపు రం మండలం కొత్తపల్లిలోని శ్రీ వెంకటే శ్వర చేనేత సహకార సంఘం (HWCS Ltd.) నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం చైర్మన్‌గా చిటుకుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా బిట్ల ఆం జనేయులు, కార్యదర్శిగా కారంపూరి చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గుమ్మడవెల్లి రవి, వంగ లక్ష్మి, భేతి చంద్రమౌళి, మహేశ్వరం భాగ్యమ్మ, కందగట్ల సుదర్శనం, వంగ సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతన పాలకవర్గానికి గ్రామ ప్రజ లు, చేనేత కార్మికులు, సంఘ సభ్యు లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. నూతన పాలకవర్గం నాయ కత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన చైర్మన్ చిటుకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సభ్యుల సహకారంతో చేనేత రంగ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# మీసేవ కేంద్రాల్లో బుకింగ్ సేవలను సమర్థవంతంగా నిర్వహించాలి

*** అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని మీసేవ వీఎల్ఈలకు సదరం (యూడీఐడీ), నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్), మీసేవ



ద్వారా యూరియా బుకింగ్ సేవల అమలుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సదరం, ఎన్ఎఫ్‌బీఎస్ సేవలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందేలా చూడాలని సూచించారు. దరఖాస్తుల నమోదు సమయంలో అవసరమైన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన యూరియా బుకింగ్ సేవపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రతి అర్హులైన రైతుకు ఈ సేవను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుములు మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేయకుండా ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని వీఎల్ఈలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు, డీపీఎం నర్మద, ఏపీఎం నాగేశ్వరరావు, టీజీటీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, టీఎస్ ఆన్‌లైన్ జిల్లా మేనేజర్ రాకేష్, జిల్లాలోని మీసేవ కేంద్రాల వీఎల్ఈలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం అసోసియేట్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల రామవరం ఉన్నత పాఠశాలలో చదివినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నామని , పాఠశాలను బలోపేతం చేయడంలో మా వంతు కృషి చేస్తామని వారు అంటూ , పాఠశాలకు మౌలిక అవసరాలైన ఫ్యాన్లను అందజేయడంతో పాటు , పాఠశాలలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం. జాకీర్ హుస్సేన్ ,రామ్ ,జీవన్ , ఎం. గోపి , అగస్టీన్ , శివరాం , రాయమల్లుతో పాటు పాఠశాల హెచ్ఎం భరత్ కుమార్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

## 36 ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 36 ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, విద్యాశాఖ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణంతో పాఠశాలలను మూసివేయడం సరైన నిర్ణయం కాదని, డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్‌తో పాటు పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతే లక్ష్యం.. కాటారం ప్రభుత్వ పాఠశాలలో షీ టీం–భరోసా అవగాహన సదస్సు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల కోసం జిల్లా పోలీసుల షీ టీం-భరోసా సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ గుడ్ టచ్-బ్యాడ్ టచ్, వీధి వేధింపులు, మహిళల భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలను ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థినులకు సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే షీ టీం హెల్ప్‌లైన్ 8712658162కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్, భరోసా బృందం సభ్యులు, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

*** కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సేవా కార్యక్రమం**




మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: మేడిపల్లిలోని కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజోజు నరసింహా చారి అధ్యక్షత వహించారు. డిస్ట్రిక్ట్ 320F, రీజియన్-6, జోనల్ చైర్‌పర్సన్ లయన్ వేముల నాదం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని" ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సమాజ సేవకు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లయన్ మేకల మల్లేశం,లయన్ లావణ్య,లయన్ సోమేశ్వర్, లయన్ సావిత్రి, లయన్ దుర్గ,లయన్ పల్లె బాలరాజు, కోశాధికారి లయన్ మహేందర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




జనగామ, ప్రజాస్ఫూర్తి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జూలై 13న నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 1,14,055 మంది పిల్లలు, బాలబాలికలు, యువతకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని ఆదేశించారు. మొదటి రోజు మాత్రలు తీసుకోని వారికి జూలై 20న నిర్వహించే మాప్‌అప్ దినం ద్వారా తప్పనిసరిగా మందులు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. నులి పురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయని, అల్బెండజోల్ మాత్రల ద్వారా వాటిని నివారించవచ్చని వివరించారు.వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని కలెక్టర్ కోరారు. సమావేశం అనంతరం కలెక్టర్ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె. మల్లిఖార్జున్ రావు, జిల్లా విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యాధికారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

*** జిల్లా కలెక్టర్ కె.హరిత**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలలను విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కెహరిత అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం పెద్దపట్నాపూర్ లో గల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పట్టిక, వంటగది, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి సోమవారంలోగా పాఠశాలలో ఉండేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి ఆపార్ కార్డు కలిగి ఉండేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చర్చి పునర్నిర్మాణానికి సహకరించండి



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: కార్పొరేషన్ పరిధి గంగాహుస్సేన్ బస్తిలో చర్చి పునర్నిర్మాణానికి స్థానికులు సహకరించాలని ప్రార్థనా మందిరం నిర్వాహకులు కోరారు. గురువారం చర్చి పునర్నిర్మాణ స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గంగబీషన్ బస్తిలో 2011సంవత్సరం నుంచే 'నీ ప్రార్థనా మందిరం' చర్చి ఉందని, ఈ చర్చికి జిల్లా నలుమూలల నుంచి అనేకమంది పాస్టర్లు, క్రిస్టియన్లు, నమ్మకస్తులు వచ్చి ప్రార్థనలు చేసుకునే వారని తెలిపారు. కాలక్రమేనా చర్చి శిధిలావస్థలోకి చేరడంతో 2025లో తొలగించడం జరిగిందని, అదే స్థలంలో కొత్తగా నిర్మాణం చేపట్టాలని పనులు మొదలుపెట్టిన క్రమంలో, కొంతమంది వ్యక్తులు పనులను అడ్డుకుంటున్నారన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. చర్చికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని, క్రమబద్దీకరణ పట్టా కోసం కూడా దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. ఏడాది కాలంగా ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేసుకునే వందలాదిమంది అవస్థలు పడుతున్నారని, నిర్మాణ పనులు అడ్డుకునే వారిపై పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నీ ప్రార్థనా మందిరం నిర్వాహకులు కిన్నెర లక్ష్మణ్, మణి, లక్ష్మి, సుశీల, అరుణ్ పాస్టర్, రాజు, స్థానికులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాల్లో రూ.10తో యూరియా ముందస్తు బుకింగ్

**– రైతులకు ప్రభుత్వం కీలక సౌకర్యం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సకాలంలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారా యూరియా ముందస్తు బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. రైతులు తమకు సమీపంలోని మీసేవ కేంద్రాల్లో కేవలం రూ.10 సేవా రుసుము చెల్లించి యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని ఆయన సూచించారు. బుకింగ్ కోసం పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. బుకింగ్ పూర్తయిన తర్వాత ప్రత్యేక ఐడీతో కూడిన రసీదును అందజేస్తామని తెలిపారు. పోడు పట్టాలు కలిగిన రైతులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. మొబైల్ నంబర్ మార్పు, కౌలు రైతుల నమోదు వంటి సేవల కోసం సంబంధిత రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. అలాగే డిజిటల్ సంతకం పూర్తికాని భూముల పట్టాదారులు కూడా ఆధార్ ఆధారంగా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ వెల్లడించారు.

## ఓటు హక్కుకు తొలి అడుగు సరైన నమోదు

- **బి ఎల్ ఏ లు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూడాలి**
- **డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో చుంచుపల్లి మండలంలో గల ధన్బాద్ గ్రామమునందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఎల్ ఏ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చూడాలని, అలాగే తప్పులు, అభ్యంతరాలు, మార్పులు, చేర్పులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని , ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడానికి కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లింగోజి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ బాబు, మంద హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అణువిద్యుత్ కేంద్రం లక్ష్యంగా అమెరికా దాడి ఇరాన్

తమ దేశంలోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో అమెరికా వైమానిక దాడులు చేసినట్లు ఇరాన్ ఆరోపించింది. అయితే, ఏదైనా నష్టం వాటిల్లిందా? అన్న విషయంపై స్పష్టత లేదు. ఇరాన్ ఆరోపణలపై అమెరికా సైన్యం కూడా స్పందించలేదు. ఇరాన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ఏకైక విద్యుత్ ప్లాంట్ బుషెహర్ కావడం గమనార్హం. రష్యన్ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో ఉన్న ఈ ప్లాంట్ పరిసర ప్రాంతాలపై యుద్ధం ప్రారంభం నుంచి పలుసార్లు దాడులు జరిగాయి. ఇటీవల జరిగిన దాడిలో క్షిపణి శకలం తగిలి ప్లాంటు సిబ్బందిలో ఒకరు చనిపోయారని ఇరాన్ వెల్లడించింది. సమీపంలోని భవనం కూడా దెబ్బతిన్నట్లు



తెలిపింది. అయితే, దీనిని లక్ష్యంగా చేసుకొని దాడులు జరగడం ఆందోళనకర పరిణామమే అయినప్పటికీ.. ఆ ఘటనలో అణువిద్యుత్ కేంద్రం నుంచి రేడియేషన్ విడుదల కాలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తెలిపింది.



## అందుకే దీపికను పక్కన పెట్టారు

కల్కి 2 నుంచి దీపికా పదుకోణ్‌ను పక్కనపెట్టడంపై టాలీవుడ్ సీనియర్ ప్రొడ్యూసర్ కాట్రగడ్డ ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన రియాక్ట్ అయ్యారు. "దీపికా పదుకోణ్‌తో సినిమా అంటే రోజువారీ ఖర్చులే చాలా ఉంటాయి. ఒక్కోసారి లక్షల వరకు వెచ్చించాల్సి వస్తుంది. ఆమె వసతి కోసం లగ్జరీ హోటల్స్, విల్లాలు బుక్ చేయాల్సిందే. విమాన ప్రయాణపు ఖర్చులకైతే అంతే ఉండదు. పదే పదే జర్నీలు చేస్తూనే ఉంటుంది. రెమ్యూనరేషన్‌తో పాటుగా ఈ అదనపు ఖర్చులను నిర్మాతలే భరించాలి. ఆమె లగ్జరీ కోరికలను భరించలేకే కల్కి 2 సినిమా నుంచి పక్కనపెట్టారు" అంటూ కాట్రగడ్డ కామెంట్స్ చేశారు. ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతోన్నాయి. ఈ వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. కాగా దీపికా ప్లేస్ లో సాయిపల్లవిని రీప్లేస్ చేసినట్లు సమాచారం.



## మైసా కోసం మస్త్ రిస్క్..

లేడీ ఓరియెంటెడ్ మూవీ మైసా కోసం రష్మిక మందన్న పెద్ద సాహసమే చేసింది. ఇటీవలే ఆమెపై డైరెక్టర్ ఓ అండర్ వాటర్ ఫైట్ సీన్ తీశారు. ఇందులో డూప్ లేకుండా నేషనల్ క్రష్ స్వయంగా నటించింది. రిస్క్ తీసుకొని యాక్షన్ ఎపిసోడ్‌ను పూర్తి చేసింది. ఈ ఫైట్ సీక్వెన్స్ కోసం రష్మిక స్పెషల్‌గా ట్రైనింగ్ కూడా తీ సుకుందట. అండర్ వాటర్ సీక్వెన్స్ తో రాబోతున్న ఫస్ట్ తెలుగు ఫిమేల్ ఓరియెంటెడ్ మూవీగా మైసా నిలవబోతున్నట్లు మేకర్స్ వెల్లడించా రు. ఈ ఫైట్ సీన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందని అంటున్నారు. హై ఇంటెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీకి రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 15న టీజర్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అక్టోబర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.





## టాలీవుడ్‌లోకి మరో వారసుడి ఎంట్రీ

టాలీవుడ్‌లోకి  మరో వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సమాచారం. విక్టరీ వెంకటేష్ తనయుడు అర్జున్ హీరోగా అరంగేట్రం చేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కొత్త దర్శకులతో పాటు త్రివిక్రమ్, శేఖర్ కమ్ముల, వెంకీ అట్లూరి వంటి  డైరెక్టర్లను అప్రోచ్ అయినట్లు తెలిసింది. తండ్రి బాటలోనే కామెడీ ప్రధానంగా సాగే ఫ్యామిలీ లవ్‌స్టోరీతో తొలి అడుగు వేయాలని అనుకుంటున్నాడట. ఈ ఏడాదే మూవీ పైకి వచ్చే అవకాశం ఉందట. ఈ దగ్గుబాటి వారసుడి డెబ్యూ మూవీపై త్వరలోనే అఫీషియల్ రానుందని అంటున్నారు. హీరో ఎంట్రీ కంటే ముందు తండ్రి వెంకటేష్ ఆదర్శ కుటుంబం మూవీలో అర్జున్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా అర్జున్ ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్నాడు. ఇటీవలే తన మనసులోని కోరికను  బయట పెట్టగా వెంకటేష్ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడట.

## డబ్బుల కోసం ముద్దులు పెట్ట

డబ్బుల కోసం లిప్‌లాక్‌లు, ఇంటిమేట్ సీన్లు చేసే టైప్ తాను కాదని సాయి పల్లవి అన్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఓ మంచి ఫ్యామిలీతో పాటు ఇల్లు, కారు, సరిపడా డబ్బు ఉంటే చాలు. జీవితాన్ని ఆనందంగా గడపొచ్చు. అవన్నీ నాకు ఉన్నాయి. అవసరానికి మించి డబ్బు కూడబెట్టుకోవడానికి మరొకరిని ముద్దు పెట్టుకోవాల్సిన పని లేదు. ఉన్నవాటితో సంతృప్తిగా ఉంటా. బోల్డ్ కథలు నాకు సరిపోవు. అది తెలిసి కూడా కొందరు దర్శకులు కావాలనే గ్లామర్ కథలతో నా దగ్గరకు వస్తుంటారు. వారికి అర్థమయ్యేలా చెబుతుంటా. నా మాటలతో హర్టయిన డైరెక్టర్లు ఉన్నారు.. అని వివరించింది ఈ న్యాచురల్ బ్యూటీ. కాగా యశ్ టాక్సిక్ మూవీలో కియారా బోల్డ్ సీన్లకు కౌంటర్‌గానే సాయిపల్లవి కామెంట్లు చేసిందని కొందరు నెటిజన్లు అంటున్నారు. పెళ్లి తర్వాత ఇలాంటి సీన్లు చేయడం ఏంటంటూ కియారాను ట్రోల్ చేస్తున్నారు. సాయిపల్లవిని చూసి నేర్చుకోవాలంటూ కామెంట్లు పెడుతున్నారు.

## సౌత్ అబ్బాయినే పెళ్లాడతా

రాజాసాబ్ బ్యూటీ నిధి అగర్వాల్ పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ రూమర్లపై ఓ ఈవెంట్‌లో నిధి అగర్వాల్ రియాక్ట్ అయ్యింది. "వయసైపోతుందనో, సొసైటీ ఒత్తిడులతో ఇతర కారణాల వల్ల పెళ్లి చేసుకోవాలనే అభిప్రాయానికి నేను పూర్తి వ్యతిరేకం. వివాహం అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో తీసుకొనే కీలక నిర్ణయాల్లో ఒకటి. దానిపైనే భవిష్యత్తు, కలలు  ఎన్నో ఆధారపడి ఉంటాయి. అందుకే పెళ్లి విషయంలో తొందరపడటం లేదు. అలాగని పెళ్లికి వ్యతిరేకం కాదు. నేను కోరుకున్న లక్షణాలున్న అబ్బాయి ఇప్పటివరకు తారసపడలే. అలాంటి వాడు దొరికితే పెళ్లి గురించి ఆలోచిస్తా. సౌత్ అబ్బాయినే పెళ్లి చేసుకోవాలని ఉంది. ప్రస్తుతం కెరీర్ మీదనే ఫోకస్ చేస్తున్నా" అని నిధి చెప్పుకొచ్చింది. కాగా ప్రస్తుతం తెలుగులో రెండు, హిందీలో రెండు సినిమాలతో బిజీగా ఉంది ఈ అమ్మడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025  RNI.No. APTEL/2009/29786.